క్లుప్తంగా

బలసానికి మద్దతుగా ప్రచారం

కొమ్మూరు(కాకుమాను): మరో రెండు రోజుల్లో జరగనున్న సార్వత్రికల ఎన్నికల్లో జగనన్నకు అండగా, ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కాకుమాను జడ్పీటీసీ ముజావర్ షక్ గుల్జార్ బేగం కోరారు. కొమ్మూరు ముస్లిం కాలనీలో గ్రామ సర్పంచ్ గేరా జ్యోతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ గుల్జార్ బేగం మాట్లాడుతూ..సంక్షమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో సక్రమంగా అందింస్తున్న ఏకైక నాయకుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. పారదర్శక పాలనకు పట్టం కట్టేలా ఈ ఎన్నికల్లో విజయం కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని గుల్జార్ కోరారు.

ఊపందుకున్న వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు

గుంటూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం ఊపందుకుంది. రు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్యలను ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. నల్లపాడులో స్థానిక కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుగ్గెంపూడి కిషోర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దపలకలూరు ఎల్‌బీసీ కాలనీలో స్థానిక కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, తోకావారిపాలెంలో దొడ్డా సామ్రాజ్యం, బత్తుల వెంకటరావు, నగరాలులో డివిజన్ కన్వీనర్ ఆరిక శ్రీనివాసరెడ్డి, రాచకొండ ముత్యాలరాజు, జొన్నలగడ్డలో ఏఎస్‌ఆర్ సీడ్స్ అధినేత ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ పులగం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మబ్బు శిరీష, వంగా నవీన్‌రెడ్డి ఇంటింటికి తిరిగి బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు.

టీడీపీ 'మందు' చూపు

ప్రత్తిపాడు: సార్వత్రిక ఎన్నికల వేళ మద్యం దుకాణాలు ముందుగానే మూసేయాలనే ఆదేశాల నేపథ్యంలో టీడీపీ నాయకులు మందు చూపుతో వ్యవహరిస్తున్నారు. ఓవైపు మద్యం వినియోగం పూర్తిగా నిషేధించేందుకు ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంటే టీడీపీ నాయకులు మాత్రం విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల కళ్లుగప్పి గుట్టుచప్పుడు కాకుండా మద్యాన్ని ముందుగానే అధిక మొత్తంలో కొనుగోలు చేసి గ్రామాల్లోకి తరలిస్తున్నారు. మరో 48 గంటల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకు మద్యం దుకాణాలకు సెబ్ అధికారులు సీల్ వేయనున్నారు. ఈ విషయాన్ని ముందే గ్రహించిన టీడీపీ నాయకులు ముందుగానే సర్దుకున్నారు. పగలు అయితే ప్రత్యేక బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల తాకిడి ఎక్కువగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో రాత్రి సమయాల్లో మద్యం సీసాలను గ్రామాల్లోకి తరలించేస్తున్నారు. ఆయా పార్టీల పెద్ద నాయకుల కనుసన్నల్లో పకడ్బందీ వ్యూహాలతో ఈ చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ఆర్‌వీఆర్‌జేసీలో జాతీయ సాంకేతిక దినోత్సవం



గుంటూరు రూరల్: ఆర్ వీఆర్ జేసీలో జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల అద్భుత సేవలను స్మరించుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యతన్నారు. అనంతరం క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు. జాతీయ స్థాయిలో జరిగిన ప్రొటోటైప్, హ్యాకథాన్, పోటీలలో విజయాలు సాధించిన కళాశాల విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కె కృష్ణప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ కె ప్రవీణ్, డాక్టర్ కె శోభ, డాక్టర్ ఎస్ ధరణికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం ద్వారానే సంక్షేమ పథకాలు సాధ్యం

పెదకాకాని: ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరుకున్న వేళ, వైఎస్సార్ సీపీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి వెళుతున్నారు. ఐదేళ్లలో జరిగిన సంక్షేమాభివృద్ధిని వివరిస్తున్నారు. పొన్నూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు మద్దతుగా విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పెదకాకాని, నంబూరు గ్రామాల్లో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలంటూ ప్రజల్ని అభ్యర్థిస్తున్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గుజ్జుల సుమతి, ఉప సర్పంచి వుయ్యూరు భవాని నంబూరు గ్రామ కన్వీనర్ భీమవరపు కృష్ణారెడ్డి, జొన్నల గంగాధరరెడ్డి, సయ్యద్ సుభాని, సయ్యద్ ఫైజుద్దీన్ (బాషా), అబ్దుల్ లతీఫ్, షేక్ షబ్బీరా , జొన్నల గంగాదరరెడ్డి, షేక్ ఇస్మాయిల్, మందాల పవన్‌రెడ్డి, షేక్ జాని, షేక్ మహబులాల్ పాల్గొన్నారు.

విజయంపై కాదు.. మెజారిటీపైనే దృష్టి

- అందరికీ అందుబాటులో ఉంటా
- ప్రత్తిపాడును ప్రగతి పథంలో నడిపిస్తా
- రైతుల సమస్యల్ని పరిష్కరిస్తా
- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తా
- 'సాక్షి' ఇంటర్వ్యూలో ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్



ప్రత్తిపాడు: ప్రత్తిపాడు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ అన్నారు. నియోజకవర్గానికి వచ్చిన అనతి కాలంలోనే అన్ని మండలాల్లో విస్తతంగా పర్యటించానని, ప్రజలు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఆకళింపు చేసుకున్నానని ఒక్కో సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఏ సమయంలోనైనా ప్రజలు, కార్యకర్తల కోసం నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయంటున్న బల సాని కిరణ్ కుమార్ తో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ పాఠకుల కోసం.

ప్రశ్న: మీకు ఏ మాత్రం పరిచయం లేని నియోజకవర్గంలో తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు? ప్రజల నుంచి ఎలాంటి స్పందన లభిస్తోంది?

ఎమ్మెల్యే : సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రత్తిపాడు వచ్చాను. ఈ ప్రాంతం నాకు పరిచయం లేనప్పటికీ, గ్రామాల్లోకి వెళ్లినప్పుడు వాళ్లు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలు మరువలేను. ఈ ప్రాంత ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను. తొలిసారే అయినప్పటికీ నియోజకవర్గంలో విజయం సాధిస్తాననే నమ్మకాన్ని ప్రజలు కల్పించారు. నా విజయాన్ని సీఎం జగన్‌కు బహుమతిగా అందిస్తా.

ప్రశ్న: మీరు గెలుపు ఖాయమంటున్నారు. ప్రతిపక్షాలేమో నియోజకవర్గంలో అసలు అభివృద్ధి జరగలేదని విమర్శిస్తున్నాయి? వాటికి మీ సమాధానం?

ప్రశ్న: సంక్షేమ పథకాలు సంతృప్తకర స్థాయిలో ప్రజలకు అందాయని మీరు భావిస్తున్నారా?

ఎమ్మెల్యే : కచ్చితంగా. కులమతాలు, పార్టీలకతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత దేశచరిత్రలో ఒక్క సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుంది. 2019 నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో 3,26,638 మంది లబ్ధిదారులకు సంక్షేమ పథకాల రూపేణా రూ. 1,507 కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యాయి. ఇక నాన్‌డీబీటీ ద్వారా 1,11,176 మంది లబ్ధిదారులకు దారులకు రూ. 289.49 కోట్లు బదిలీ అయ్యాయి. ఇంత పెద్ద మొత్తంలో సంక్షేమం అమలు కావడం నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి.

ఎమ్మెల్యే : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన సాగించారు. గ్రామ స్వరాజ్యాన్ని పల్లెల్లో సాకారం చేశారు. నియోజకవర్గంలో రూ. 65 లక్షలతో అగ్రిల్యాబ్, రూ.6 కోట్లతో సీహెచ్‌సీ ఆధునికీకరణ, ఒక్కో సచివాలయానికి రూ. 45 లక్షల చొప్పున 50 భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, వాటర్ ట్యాంకులు, ఆర్వో ప్లాంట్‌ల నిర్మాణం జరిగింది. ఇవికాక ప్రత్తిపాడు -పాతమల్లాయ పాలెం రోడ్డు, నిమ్మగడ్డవారిపాలెం- కొత్త మల్లాయపాలెం మీదుగా పల్లపాడు రోడ్డు.. ఇలా రహదార్ల నిర్మాణాలూ ప్రాధన్యతా క్రమంలో జరిగాయి. ఇక పాఠశాలల్లోనైతే సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. ఇదంతా అభివృద్ధి కాదా చెప్పండి. విమర్శించే వాళ్లు ఒక్కసారి పునరాలోచించుకోవాలి. అభివృద్ధి అంటే ఏంటో అర్థం తెలుసుకోవాలి.

ప్రశ్న: మరో 48 గంటల్లో పోలింగ్ మొదలు కానుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు మీరేమైనా చెప్పదలచుకున్నారా?

ఎమ్మెల్యే : ఈ ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయి. పేదల తరఫున వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్విరామంగా పోరాడుతున్నారు. పెత్తందారులకు మనం ఓటుతో సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. ఓటు వేసేముందు అక్కచెల్లెమ్మలు, ఓటర్లు ఆలోచించాలి. ఇచ్చిన మేనిఫెస్టోను మాటతప్పకుండా అమలు చేసిన నాయకుడు కావాలో? అమలు సాధ్యం కాని హామీలతో మేనిఫెస్టో ఇచ్చిన మా యగాళ్లు కావాలో ఒక్క నిమిషం ఆలోచించండి. నియోజకవర్గ ప్రజలు ఈ విషయంలో విజ్ఞతతో ఆలోచించాలి.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

- మళ్లీ వైఎస్సార్ సీపీకే ప్రజల మద్దతు
- టీడీపీ రాజకీయాస్త్రం..దుష్ప్రచారం
- ఏ ప్రభుత్వంతో ప్రయోజనమో ప్రజలకు బాగా తెలుసు
- ఆలోచించి ఓటు వేయకపోతే భవిష్యత్తుకు చేటు
- సాక్షి ఇంటర్వ్యూలో పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



పొన్నూరు: పొన్నూరు నియోజకవర్గంలో టీడీపీ హయాంలో దశాబ్దాలుగా పెత్తందారీ వ్యవస్థ రాజ్యమేలిందని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. ఈ పరిస్థితికి చరమగీతం పలకాలనే లక్ష్యంతో గత ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టారని, ఈ ఎన్నికల ఫలితాలతో ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని మురళీకృష్ణ జోస్యం చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ఒకటి రెండింటిని చంద్రబాబునాయుడు గతంలో అమలుచేసి ఉంటే ఆయన్ను ఎల్లోమీడియా ఏకంగా దైవాంశసంభూతుడ్ని చేసుండేదని విమర్శించారు. పొన్నూరులో ఈసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమంటోన్న అంబటితో సాక్షి ప్రత్యేక ఇంటర్వ్యూ పాఠకుల కోసం.

ప్రశ్న. : ప్రజల మద్దతు మీకెలా ఉందని భావిస్తున్నారు? .

అంబటి: నియోజకవర్గ ప్రజలంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారు. ప్రచారంలో ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు. ఓటడిగేందుకు ప్రజల ముందుకు వెళ్లేటప్పుడు ఇదివరకు తామేం చేశామో వివరించాలి. ఓటేస్తే ముసుముందు ఏం చేస్తామో చెప్పాలి. టీడీపీ వాళ్లకి అలాంటిదేమీ లేదు. కానీ వైఎస్సార్ సీపీ ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తోంది. ప్రభుత్వం నుంచి ఏరూపంలో సాయమందిందని అడుగుతున్నాం. ఓటేయాలంటే ధైర్యంగా అడుగుతున్నాం.

ప్రశ్న. : పొన్నూరులో

అంబటి: పొన్నూరులో వైఎస్సార్ సీపీకి మంచి పట్టుంది. చెప్పాలంటే పార్టీ గ్రాఫ్ గతం కంటే బాగా పెరిగింది. కచ్చితంగా మెరుగైన మెజార్టీ సాధిస్తాం. ఇటీవల ఇతర పార్టీల నాయకుల చేరికలే ఇందుకు సాక్ష్యం. ఎవరేమిటో ప్రజలకు తెలుసు. గ్రామ సచివాలయ వ్యవస్థ, అమ్మఒడి, పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి అనేవి జగన్ పాలనలో మేటి సంస్కరణలు. వీటిలో ఏ ఒక్కటైనా చంద్రబాబు అమలుచేసుంటే పచ్చమీడియా ఏకంగా దైవాంశసంభూతుడ్ని చేసుండేవాళ్లు.

ప్రశ్న. : ఈ ఎన్నికల్లో విజయతీరాలపై మీ వ్యూహం? ..

అంబటి: ప్రత్యేక వ్యూహాలు ఏమీలేవు. గత 59 నెలల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే మా ప్రచారాస్త్రాలు. వాటినే మా విజయానికి ఆయుధాలుగా మలచుకుంటున్నాం.మంచి చేశామా? లేదా? చెప్పండంటూ ప్రజల్ని అడుగుతున్నాం. వారే చిరునవ్వుతో సమాధానమిస్తున్నారు.

ప్రశ్న. : నియోజకవర్గ అభివృద్ధికి మీ భవిష్యత్ కార్యాచరణ వివరిస్తారా?

అంబటి: ఓ వైపు ఎన్నికల ప్రచారం చేస్తూనే ప్రజల నుంచి సమస్యలనడిగి తెలుసుకున్నాను. వాటన్నింటినీ డైరీలో రాసుకున్నాను. సాగు, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి వాటిలో ప్రదానమైనవి. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తా. నా లక్ష్యం ఒక్కటే రాష్ట్రంలోనే అభివృద్ధిలో పొన్నూరు అగ్రస్థానంలో నిలబెట్టడం.

ప్రశ్న. : మీ ప్రత్యర్థుల దుష్ప్రచారం మాటేంటి.

అంబటి: వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ఎనలేని అభిమానం చూపినట్లు నటించి ఐదేళ్లలో కొందరు నాయకులు లబ్ది పొందారు. పదవులతో అధికారం అనుభవించారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి గూటికి చేరిపోయారు.అలాంటి వారిని చూసి జనం నవ్వుకుంటున్నారు. వారి ఆరోపణల్లో వాస్తవాలేమిటో ప్రజలకు తెలుసు. మట్టి విక్రయాలు. ప్రభుత్వ ఉద్యోగాల అమ్మకాలు, జన్మభూమి కమిటీల అరాచకాలు..ఇవన్నీ టీడీపీ హయాంలో జరిగినవే. ప్రజలు ఎన్నటికీ వీటిని మరచిపోరు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



వడ్లమూడిలో ఎన్నికల ప్రచారంలో తనపై పూల వర్షం కురిపించిన స్థానిక మహిళలతో అంబటి మురళీకృష్ణ

- వైఎస్సార్‌సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ
- పలు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

చేబ్రోలు : ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గరువుపాలెం, గౌడపాలెం, ముస్లిం కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, సమస్యలను తెలుసుకుంటూ ముందుకు కదిలారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. ప్రచార రథం నుంచి ప్రజలకు అబివాధం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందని, మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

కిలారి, బలసానిలను గెలిపించండి

ప్రత్తిపాడు, తూర్పుపాలెం గ్రామాల్లో మాజీ మంత్రి రావెల ప్రచారం

ప్రత్తిపాడు: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆయన ప్రత్తిపాడు, తూర్పుపాలెం, పాతమల్లాయపాలెం గ్రామాల్లో పర్యటించారు. తొలుత రామవాగు నుంచి ప్రచార రథంపై ర్యాలీగా వెళ్లిన ఆయన మెయిన్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగజ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రా వెల మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు బలసానిని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నా రు. ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి అత్యధిక మెజారిటీతో బలసాని, కిలారిలను గెలిపించాలన్నారు.

భూయాజమాన్య హక్కు చట్టంపై టీడీపీ తప్పుడు ప్రచారం

భూయాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్)పై వందల కోట్ల రూపాయల మేర ప్రకటనలకు ఖర్చు పెడుతూ టీడీపీ దుష్ప్రచారం చేస్తుందని మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు విమర్శించారు. ప్రత్తిపాడులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కేంద్ర ప్రభుత్వమే తీసుకు వచ్చిందన్నారు. లోప భూయిష్టంగా ఉన్న రిజిస్ట్రేషన్ విధానాన్ని సమూలంగా ప్రక్షాళన చేసి, మార్చేందుకు 2019లో కేంద్రం నీతి ఆయోగ్ ద్వారా అన్ని రాష్ట్రాలకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును పంపి, అమలు చెయ్యండని చెప్పిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోనూ అమలు చేసే ప్రక్రియలో భూముల రీ సర్వే జరుగుతుందన్నారు.

ఆరోజు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ చట్టానికి సంపూర్ణ మద్దతునిచ్చి ఇప్పుడు బురదజల్లడం బాధాకరమన్నారు. సమావేశంలో నాయకులు గంగిరెడ్డి చెన్నారెడ్డి, జి. పరమారెడ్డి, రవీంద్రరెడ్డి, బాపతు వెంకటరమణ తదితరులున్నారు.



బలసాని కిరణ్‌ను గెలిపించాలంటూ ప్రత్తిపాడు రోడ్‌షోలో మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు

మామిళ్ల పల్లి.. ప్రగతి వాకిట ప్రణమిల్లి

2019 -2024 కాలంలో రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం ప్రభవిల్లింది. పల్లెల్లో అభివృద్ధి, మానవవనరుల పురోగతి స్పష్టంగా కనిపించింది. ప్రగతి అంటే పునాదులేసి భవనాలు కట్టడం కాదు, విద్య,వైద్యం, ఆరోగ్యం, కర్షక క్షేమంతో పాటు సకల మౌలిక వసతుల కల్పన మెరుగైనప్పుడే అభివృద్ధికి బీజం పడుతుందన్న మేధావుల మాటల్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజం చేసి నిరూపించారు. ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి జోడెద్దులుగా సమతూకం పాటిస్తూ పల్లెలను ప్రగతి బాట పట్టించారు. ఫలితం గ్రామాలు పాలనాలయాలుగా మారాయి. ప్రజలకు ప్రయాసలు తప్పాయి. మామిళ్లపల్లిలో కనిపిస్తున్న సంక్షేమాబివృద్ధి ఛాయలే ఇందుకు అద్దంపడుతున్నాయి. - పొన్నూరు





రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం (ఇన్‌సెట్) రూ.22లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

- సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాలో రూ. 22 కోట్లు
- రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ కార్యక్రమాలకు రూ. 7 కోట్లు
- అటు సంక్షేమం..ఇటు అభివృద్ధికి చిరునామాగా మామిళ్లపల్లి

మామిళ్లపల్లి గ్రామం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. గ్రామంలో అభివృద్ధితో పాటు పేద పిల్లల విద్యాభివృద్ధికి రూ.3.5 లక్షలతో ట్యాబ్‌ల పంపిణీ, విద్యాకానుకకు రూ. 17 లక్షలు, గోరుముద్ద, సంపూర్ణ పోషణకు రూ.76 లక్షలు, ఇంటింటికీ రేషన్‌కు రూ.3.12 కోట్లు, జగనన్న తోడు పథకం ద్వారా రూ.38.54 లక్షల వడ్డీలేని రుణాలు, జగనన్న ఇళ్ల స్థలాల కొనుగోలు, వాటి అభివృద్ధికి రూ.3.42 కోట్లను ప్రభుత్వం వెచ్చించింది.

గ్రామ సచివాలయ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా గడిచిన 59 నెలల కాలంలో 22 కోట్ల 2 లక్షల నగదు నేరుగా (డీబీటీ) లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జమ చేసింది.

పథకం పేరు	లబ్దిదారుల సంఖ్య	కేటాయించిన మొత్తం (రూ.లలో)
జగనన్న అమ్మ ఒడి	429	2,0085,399
జగనన్న విద్యాదీవెన	245	84,23,350
జగనన్న వసతి దీవెన	204	28,81,596
రైతు భరోసా	617	2,65,12,500
సున్నావడ్డీ పంట రుణాలు	262	60,72844
రైతులకు ఇన్పుట్ సబ్సిడీ	534	54,56865
పెన్షన్ కానుక	819	7,76,38,00
వైఎస్సార్ చేయూత	354	1,61,06,250
వైఎస్సార్ ఆసరా	886	3,10,59,884
వైఎస్సార్ సున్నావడ్డీ	1020	26,71959
కాపు నేస్తం	78	37,05,000
ఈబీసీ నేస్తం	41	11,55,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	199	86,14,467
హౌసింగ్(లబ్దిదారులకు చెల్లింపులు)	24	25,95,630
వైఎస్సార్ భీమా	17	28,80,000
వైఎస్సార్ వాహనమిత్ర	44	14.40.000
కరోనా సహాయం	1314	13.14.000

గ్రామాభివృద్ధికి కేటాయింపులిలా..

1. గ్రామాభివృద్ధికి నాడు నేడు పథలో పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి రూ.**45,20,654**
2. గ్రామ సచివాలయం, రైతు భరోసా, ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి రూ.**87.60** లక్షలు
3. రోడ్లకు రూ.**14.11**లక్షలు
4. ఇతర అభివృద్ధి పనులకు రూ. **52.24**లక్షలు

ఆధునికత సంతరించుకుంది



గతంలో ఎన్నడూలేని విధంగా గ్రామంలో అభివృద్ధి జరిగింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయి. సుమారు. 22 కోట్ల రూపాయలు పథకాల రూపంలో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమయ్యాయి. గతంతో పోల్చిచూస్తే ఊళ్లో ఆధునికత సంతరించుకుంది.

– జాలాది యానాదిరావు.సర్పంచ్. మామిళ్లపల్లి

పింఛన్ సమయానికి అందుతోంది



సీఎం జగన్ పాలనలో రెండు నెలల కిందటి వరకు పింఛన్ ప్రతి నెలా ఒకటో తేదినే అందేది. ఇప్పుడు చంద్రబాబు పుణ్యాన రెండునెలలుగా ఇబ్బందులు పడుతున్నాం. ఈ ఎన్నికలెప్పుడవుతాయో? జగన్ మోహన్ రెడ్డి సీఎం ఎప్పుడవుతాడో అని ఎదురుచూస్తున్నాం.

– ఇక్కుర్తి సీతారత్నం. మామిళ్లపల్లి

సంక్షేమంలో జగన్ పాలన ఆదర్శం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరు అభినందనీయం. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న నగదు వారి ఆర్థిక సాధికారతకు ఎంతగానో దోహదపడుతుంది.

– విఠల్ రావు..మాజీ ఉద్యోగి. మామిళ్లపల్లి

మోదుగుల ఆదిలక్ష్మి అంతిమ వీడ్కోలు



గుంటూరు రూరల్: మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి తల్లి ఆదిలక్ష్మి అంతిమ వీడ్కోలు శుక్రవారం ఉదయం ఇన్నర్ రింగ్‌రోడ్డులోని రెడ్డిపాలెంలో నిర్వహించారు. కుమారులు మోదుగుల వాసుదేవరెడ్డి, మోదుగుల వేణుగోపాలరెడ్డి కార్యక్రమాలు నిర్వహించారు. అంతిమ యాత్రలో రాజ్యసభ సభ్యుడు దంపతులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, దాక్షాయణి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తొలుత ఆదిలక్ష్మి చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ఆదిలక్ష్మి, పాపిరెడ్డి దంపతులు ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ప్రతి ఒక్కరికి మార్గదర్శకులని పేర్కొన్నారు. మాజీ ఎంపీ మోదుగుల మాట్లాడుతూ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని ఆకాంక్షించారు.

ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు

గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచార జోరు

పెదకాకాని: ఫ్యాన్ గుర్తుకు మీ ఓటు..మన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. మన పార్టీ వైఎస్సార్ సీపీ అంటూ గ్రామాల్లో పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి తనయుడు ఆళ్ళ చరణ్ రెడ్డి పెదకాకాని, నంబూరు, వెనిగండ్ల, ఉప్పల పాడు, తక్కెళ్ళపాడు, అగతవరప్పాడు, వెంకటకృష్ణాపురం, కొప్పురావూరు, గోళ్ళమూడి, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాల్లో శుక్రవారం ముమ్మర ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గుజ్జుల సుమతి, ఉప సర్పంచి వుయ్యూరు భవాని నంబూరు గ్రామ కన్వీనర్ భీమవరపు కృష్ణారెడ్డి, జొన్నల గంగాధరరెడ్డి, సయ్యద్ సుభాని, సయ్యద్ పైజుద్దీన్ (బాషా), అబ్దుల్ లతీఫ్ , జొన్నల గంగాదరరెడ్డి, షేక్ ఇస్మాయిల్, మందాల పవన్‌రెడ్డి, గుజ్జుల పాములరెడ్డి, అన్నపరెడ్డి రాజశేఖరరెడ్డి, బుల్లా మోజేష్, మాణిక్యరావు పెదకాకానిలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జాకీర్‌హుస్సేన్, రాఫాని, అబీబుల్లా, మస్తాన్, సయ్యద్ గౌస్, షేక్ నజీర్ అహ్మద్, అలీ, కాలా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీసీకే ఎన్టీఎఫ్ మద్దతు

గుంటూరు రూరల్:ఈ ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్‌టీఎఫ్) సంఘ నాయకులు వైఎస్ఆర్‌సీపీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ విషయాన్ని సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి మేడా రాంబాబు తెలిపారు.